CCE-II-RR/PR/NSR/NSPR(B)/999/8003

**B**

# ಆಗಸ್ಟ್ 2024 ರ ಪರೀಕ್ಷೆ-3
# AUGUST 2024 EXAMINATION-3

ಒಟ್ಟು ಮುದ್ರಿತ ಪುಟಗಳ ಸಂಖ್ಯೆ : 12 ]
Total No. of Printed Pages : 12 ]

ಒಟ್ಟು ಪ್ರಶ್ನೆಗಳ ಸಂಖ್ಯೆ : 45 ]
Total No. of Questions : 45 ]

**ಸಂಕೇತ ಸಂಖ್ಯೆ : 04-L**
**Code No. : 04-L**

**CCE RR/PR/ NSR/NSPR Reduced Syllabus**

Question Paper Serial No.

## ವಿಷಯ : ಪ್ರಥಮ ಭಾಷೆ — ತೆಲುಗು
## Subject : First Language — TELUGU

**(ಶಾಲಾ ಪುನರಾವರ್ತಿತ ಅಭ್ಯರ್ಥಿ / ಖಾಸಗಿ ಪುನರಾವರ್ತಿತ ಅಭ್ಯರ್ಥಿ / ಎನ್.ಎಸ್.ಆರ್. / ಎನ್.ಎಸ್.ಪಿ.ಆರ್.)**
**(Regular Repeater / Private Repeater / NSR / NSPR)**

ದಿನಾಂಕ : 02. 08. 2024 ] [ Date : 02. 08. 2024
ಸಮಯ : ಬೆಳಗ್ಗೆ 10-15 ರಿಂದ ಮಧ್ಯಾಹ್ನ 1-30 ರವರೆಗೆ ] [ Time : 10-15 A.M. to 1-30 P.M.
ಗರಿಷ್ಠ ಅಂಕಗಳು : 100 ] [ Max. Marks : 100

*విద్యార్థులకు సాధారణ సూచనలు :*

**Cut here/ಇಲ್ಲಿ ಕತ್ತರಿಸಿ**

1. ఈ ప్రశ్నపత్రిక 45 ప్రశ్నలు కల్గియున్నది.
2. ఈ ప్రశ్నపత్రికను రివర్స్ జాకెట్‌తో ద్వారా సీల్ చేయబడినది. పరీక్ష ప్రారంభమయ్యే సమయానికి మీ ప్రశ్నపత్రికయొక్క కుడివైపు పార్శ్వభాగాన్ని కత్తరించండి (బాణాన్ని అనుసరించి) ఎడమవైపు పార్శ్వభాగాన్ని కత్తరించరాదు. ప్రశ్నపత్రికలో పుటలు అన్నీ ఉన్నాయా అని పరీక్షించుకోండి.
3. ప్రశ్నలకు ఎదురుగా ఇవ్వబడిన సూచనలను అనుసరించండి.
4. కుడివైపు మార్జిన్‌లో ఇవ్వబడిన అంకెలు ప్రశ్నలకు కేటాయించబడిన గరిష్ఠ అంకములు / మార్కులను సూచించును.
5. ప్రశ్నపత్రికకు జవాబు రాయుటకు కేటాయించిన గరిష్ఠ సమయాన్ని ప్రశ్నపత్రిక పైభాగంలో సూచించడమైనది. అందులో ప్రశ్నపత్రిక చదవటానికి కేటాయించిన 15 నిమిషాల సమయం కూడా కల్గియున్నది.
6. మీకు ఇవ్వబడిన ప్రశ్నపత్రిక వర్షన్ మరియు మీ ప్రవేశపత్రములో ముద్రించబడిన ప్రశ్నపత్రిక వర్షన్ ఇవి రెండూ ఒకటే అని నిర్ధారించుకొనండి.

ಇಲ್ಲಿಂದ ಕತ್ತರಿಸಿ

TEAR HERE TO OPEN THE QUESTION PAPER
ಪ್ರಶ್ನೆಪತ್ರಿಕೆಯನ್ನು ತೆರೆಯಲು ಇಲ್ಲಿ ಕತ್ತರಿಸಿ

02. 08. 2024

Tear here

**I. కింది ప్రశ్నలకు దిగువన నాలుగు జవాబులు ఇవ్వబడినవి. వాటిలో సరియైన జవాబును క్రమాక్షరముతో పాటు రాయండి : 6 × 1 = 6**

1. పురాణేతిహాసాలు — ఇది ఈ సంధియగును

(ఎ) గుణ సంధి

(బి) సవర్ణదీర్ఘ సంధి

(సి) యణాదేశ సంధి

(డి) వృద్ధి సంధి

2. సుఖసంతోషాలు — ఇది ఈ సమాసమగును

(ఎ) కర్మధారయ సమాసం

(బి) ద్విగు సమాసం

(సి) ద్వంద్వ సమాసం

(డి) తత్పురుష సమాసం

3. ఓ, ఓయి, ఓరి, ఓసి — ఈ విభక్తికి చెందిన ప్రత్యయాలు

(ఎ) ద్వితీయా విభక్తి

(బి) చతుర్థీ విభక్తి

(సి) సంబోధన ప్రథమా విభక్తి

(డి) తృతీయా విభక్తి

4. పుష్పము, పండు, జంతువు, పిందె — ఇందలి గుంపుకు చెందని పదాన్ని గుర్తించండి

(ఎ) పుష్పము

(బి) పండు

(సి) పిందె

(డి) జంతువు

5. కమల — ఇది ఈ గణమగును

(ఎ) 'భ' గణం

(బి) 'న' గణం

(సి) 'స' గణం

(డి) 'మ' గణం

6. స్త్రీ, ఇంతి, వనిత — వీటికి పర్యాయ పదములనిచ్చు పదము

(ఎ) కోమలి

(బి) ధరణి

(సి) భూమి

(డి) ఆకాశం

**II. కింది వాటికి పద సంబంధాలను రాయండి : 4 × 1 = 4**

7. రాక్షసులు : రక్కసులు :: దిశ : ......................... .

8. బ్రాతిపడి : ఆశపడి :: మమత్వం : ......................... .

9. అర్హత × అనర్హత :: సహజం × : ......................... .

10. గ, జ, డ, ద, బ లు : సరళములు :: ఙ, ఞ, ణ, న, మ లు : ......................... .

**III. కింది ప్రశ్నలకు ఒక వాక్యములో జవాబులు రాయండి : 7 × 1 = 7**

11. అన్నదాత అనే పేరు ఎవరికి తగి ఉంది ?

12. ఇంద్రుడు ఎవరితో మొరపెట్టు కొన్నాడు ?

13. మొట్టమొదటి భారతీయ విమానచోదకుడెవరు ?

14. కంబారగారికి జ్ఞానపీఠ ప్రశస్తి దేనికి లభించినది ?

15. తిమ్మన ఏరంగలో నిపుణుడు ?

16. వికటించిన మానవ నాగరికతకు నిలువెత్తు సాక్ష్యాలు ఎవరు ?

17. పాండు కుమారులు ఎవరింట పెరిగారు?

**IV. కింది ప్రశ్నలకు మూడు లేదా నాలుగు వాక్యాలలో జవాబులు రాయండి : 10 × 2 = 20**

18. రైతు శ్రమించే విధాన్ని తెల్పండి.

19. ఏమి సిద్ధమని త్రిజట భావించింది ?

20. వజ్రనాభుడు ఎవరి వల్ల వరాలు పొందాడు ? అతనికి ఏ నగరం సమర్పించబడింది ?

21. రసజ్ఞత లేనివాని చదువు ఎలా నిరర్థకం ?

22. మొదటి భారతీయ రోదసీ యాత్రికుడెవరు ? అతడు ఏ దేశం తరుపున రోదసీ యాత్ర చేశాడు ?

23. అరిస్టాటిల్ దేనికి ప్రఖ్యాతి చెందాడు ?

24. కల్పన అమెరికాలో ఏయే విశ్వవిద్యాలయాలలో చదివింది ?

25. సామెత అనే మాట ఇతర భాషల్లో ఏయే పేర్లతో పిలువ బడుతున్నది ?

26. 'పెద్దల మాట చద్ది మూట' అని ఎందుకంటారు ?

27. ఆశువుగా పద్యాన్ని చెప్పడానికి ఏమేమి ఉండాలని పెద్దన చెప్పాడు ?

**V. కింది కవుల కాలము, బిరుదము మరియు రచనలను తెల్పండి : 2 × 3 = 6**

28. ఎఱ్ఱాప్రెగ్గడ

29. డా. అంతటి నరసింహం

**VI. కింది పద్య పాదమునకు గణవిభజన చేసి, యతిని గుర్తించి, ఏ పద్య పాదమో తెలుపుము : 1 × 3 = 3**

30. ''బలిమి దదీయలప్పుడు సభాముని ముఖ్యులరెట్ట పట్టి మా''

**VII. కింది వాక్యమునందలి అలంకారమును వివరించండి : 1 × 3 = 3**

31. రమణి నెమలి వలె చక్కగా నాట్యం చేస్తుంది.

**VIII. కింది సామెతలలో ఒకదానిని వివరించండి : 1 × 3 = 3**

32. సాధనమున పనులు సమకూరు ధరలోన.

*లేదా*

కడవంత గుమ్మడికాయ కత్తిపీటకు లోకువ.

**IX. కింది వానికి సందర్భములను వివరించండి : 6 × 3 = 18**

33. గట్టిగా గొల్వ రాఘవుడుండ గంటి.

34. చులకన మఱి తల్లిలేని సుతుడు కుమారా!

35. మాకును చిత్తంబులు మృగయా కౌతుక మతిశ యిల్లినది.

36. ఆమె భావోద్వేగం వర్ణనాతీతం.

37. కాయలతోపాటు కౌరవులును జలజల రాలి పడినారు.

38. ఏ పుట్టలో ఏ పామున్నదో ఎరుగుట దుర్లభం కదా!

**X. కింది పద్యానికి సారాంశాన్ని రాయండి :** **1 × 4 = 4**

39. అలివేణి బంతిపువ్వులు తాల్చిజగము
ప్రభల తీర్థపు సేవ బయనమై పోవ
చెరుకు గానుగడాసి చెమటోడ్చి తీసి
కర్షకు డందిచ్చుకడు తీపి రసము.

**XI. కింది పద్యమును పాదభంగం లేకుండా రాయండి :** **1 × 4 = 4**

40. ఆపదలందు ధైర్యగుణ .........................................

.....................................................................

.....................................................................

.................................. సిద్ధగుణంబులు సజ్జనాళికిన్.

***లేదా***

ఆకాశంబును ...................................................

.....................................................................

.....................................................................

................................................. భక్తచింతామణీ!

**XII. కింది ప్రశ్నలలో ఏవేని రెండు ప్రశ్నలకు ఎనిమిది లేదా పది వాక్యములలో జవాబులు రాయండి : 2 × 4 = 8**

41. కశ్యపుడు ఇంద్రుని ఆపద నుంచి ఎలా గట్టెక్కించాడు.

***లేదా***

ఇంద్ర సభలోనికి ప్రవేశించిన వజ్రనాభుని దౌష్ట్యలను వివరించండి.

42. కంబారగారి బాల్యం, ప్రాథమిక విద్యాభ్యాసం గురించి రాయండి.

***లేదా***

కంబారగారు చిత్రపరిశ్రమలో చేసిన కృషిని గురించి రాయండి.

**XIII. కింది గద్యాన్ని చదివి దిగువన యిచ్చిన ప్రశ్నలకు సరియైన జవాబులు రాయండి :**

**1 × 4 = 4 ( 2 × 2 = 4 )**

43. ఒక సంవత్సరం వర్షాలు కురవక, వేసవి కాలం వచ్చేసరికి బావులు, చెరువులు, కాలువలు బాగా ఎండి పోయాయి. సుద్ధి–బుద్ధి అనే రెండు కప్పలు నీటి కోసం వెతుకుతూ బయలు దేరాయి. చాలా దూరం ప్రయాణించిన తర్వాత వాటికి ఒక వ్యవసాయపు బావి కనిపించింది. గబగబా బావి దగ్గరికి వెళ్ళి తొంగి చూసి, చాలా లోతులో నీళ్ళున్నాయి, పద లోపలికి దూకేద్దాం! అంది సుద్ధి. బుద్ధి అనే కప్ప ఆలోచనల్లో పడింది ఏమిటి మిత్రమా! ఇంత పిచ్చిగా ఆలోచిస్తున్నావు. కోపంగా అంది సుద్ధి.

నువ్వు చెప్పు మిత్రమా! బావిలో ఇప్పుడు. నీళ్ళున్నాయి. లోపలికి దుకేస్తాం కానీ ఈ నీళ్ళు ఎన్ని రోజులుంటాయనే నమ్మకం, నీకేమైన ఉందా ? ఎండలు ఇలాగా

కాస్తే వర్షాలు అసలు కురవక పోతే... వచ్చే ఎడాదికి ఈ బావి ఎండిపోతుంది. అప్పుడు మనపరిస్థితి ఏమిటి ? ఆలోచించాలా ? అంది బుద్ధి. 'దాని కింత ఆలోచన ఏముంది. మళ్ళీ నీటి కోసం అలాగే వెదుకుదాం' అంది సుద్ధి. కాని నీళ్ళు ఎండి పోయిన తరువాత ఇంత లోతులో ఉన్న బావిలో నుండి మనం ఏ విధంగా పైకి రాగలం చెప్పు మిత్రమా ? అని నవ్వుతూ ప్రశ్నించింది - బుద్ధి. అప్పుడు అర్థమైంది సుద్ధికి. "మిత్రమా! నీ దూరపు ఆలోచనకు ధన్యవాదాలు, నీలాంటి మంచి మిత్రుడు దొరకుట నా అదృష్టం" అంది సుద్ధి.

***ప్రశ్నలు :***

అ) సుద్ధి–బుద్ధి (కప్పలు) దేనికోసం వెతికాయి ? ఎందుకు ?

ఆ) 'బుద్ధి అనే కప్ప దూరపు ఆలోచనకు ధన్యవాదాలు' ? ఎందుకు ?

**XIV. కింది వానిలో *ఒకదానికి* లేఖ రాయండి : 1 × 5 = 5**

44. మీ ఊరిలో త్రాగునీటి సౌకర్యం కల్పించమని మున్సిపల్ శాఖాధికారికి ఒక లేఖ వ్రాయుము.

***లేదా***

మీ పాఠశాలలో జరిపిన గణతంత్ర దినోత్సవ గురించి వివరిస్తూ నీ మిత్రునికి లేఖ వ్రాయుము.

**XV. కింది వానిలో *ఒకదానికి* 15 వాక్యాలకు మించకుండా వ్యాసమును రాయండి : 1 × 5 = 5**

45. కుటీర పరిశ్రమలు

***లేదా***

విద్యార్థులు – సంఘ సేవ

DO NOT WRITE ANYTHING HERE